www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి
# అస్త్రం
తెలుగు దినపత్రిక
సోమవారం
18 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 08 వెల:2/-

## తగ్గనున్న బీమా ప్రీమియం!..
## జీఎస్టీని తగ్గించేయోచనలో కేంద్రం

**న్యూఢిల్లీ :** జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర సర్కార్ తీసుకున్న కీలక నిర్ణయం సామాన్యులకు సైతం భారీ ఊరట లభించబోతున్నది. ఈ నిర్ణయంతో పలు రకాల ఉత్పత్తుల ధరలు తగ్గనుండటంతోపాటు బీమా పాలసీల ధరలు కూడా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న నరేంద్ర మోదీ సర్కార్..దీనిని 5 శాతానికి కుదించేయోచనలో ఉన్నది. దీంతో ఈ రెండు రకాల పాలసీలు తీసుకున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగడంతోపాటు బీమా ప్రీమియం చెల్లింపులు తగ్గనున్నాయి. బీమా ప్రీమియంలపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించాలని బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి సూచించిన విషయం తెలిసిందే. 2047 నాటికి భారతీయులందరికి బీమా ఉండాలనే నినాదంతో ముందుకు సాగుతున్న ఐఆర్‌డీఏఐ..ఈ జీఎస్టీ తగ్గింపు కొంతలో కొంత మేలు చేయనున్నది. బీమా ప్రీమియంపై జీఎస్టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించాలని సూచించింది.

# చారిత్రక భవనానికి
# రాజసం ఉట్టిపడేలా..
## పార్లమెంటు తరహాలో అసెంబ్లీ ప్రాంగణం



- ప్రధాన భవనం చుట్టూ ఉన్న ఇతర నిర్మాణాల తొలగింపు
- ఉద్యానవన విభాగ స్థలాలు సేకరించి వాటిలో నిర్మాణాలు
- జూబ్లీహాలు, ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం, బాలభవన్‌ల రీమోడలింగ్... 3 రకాల ప్రణాళికలకు రూపు..
- సీఎం ఆమోదించే తుది ప్రణాళిక ప్రకారం పనులు

హైదరాబాద్

ఢిల్లీలో పార్లమెంటు భవనం పరిసరాలు ప్రత్యేకంగా ఉన్న తరహాలోనే తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని కూడా రాజసం ఉట్టిపడేలా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఉభయసభలున్న ప్రాంగణం యావత్తు కొంత గందరగోళంగా ఉంది. వారసత్వ భవనం అయినప్పటికీ, ప్రధాన భవనానికి చేరువలో ఇతర భవనాలుండటంతో ఆ భవన ప్రత్యేకతకు కొంత భంగంవాటిల్లుతోందని ప్రభుత్వం భావిస్తోంది. సభ జరిగే సమయంలో వాహనాలకు సరైన పార్కింగ్ వసతి లేకపోవటంతో ప్రధాన భవనం చుట్టూరా నిలుపుతున్నారు. చారిత్రక ప్రాధాన్యం ఉన్న భవనం అయినప్పటికీ, దాని ప్రత్యేకతను - మిగతా3లో

## మోదీ చాలా ప్రమాదకారి.. గద్దె దింపాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే
- బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదు
- దేశ స్వాతంత్ర్యానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం
- అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొడగటం ఏమిటి



## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి

- ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పుల దృష్ట్యా బిల్డర్స్ స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలి
- నిర్మాణ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుంది
- నిర్మాణ రంగ వ్యాపారులు ఇళ్ల నిర్మాణం నాణ్యతలో రాజీ పడొద్దు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్

నగరంలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాల మేరకు నిర్మాణరంగ సంస్థలు పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైటెక్స్‌లో నిర్వహించిన క్రెడాయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పుల దృష్ట్యా బిల్డర్స్ స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని సూచించారు. నిర్మాణ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. నిర్మాణ రంగ వ్యాపారులు - మిగతా3లో



## మరో 15 రోజులే ఉన్నాయి..
## మా తలుపులు తెరిచే ఉంటాయి

- బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానులు ఉన్నా తమను సంప్రదించవచ్చు
- ఎన్నికల్లో సిసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రైవేసీని కాపాడాలన్నదే కారణం
- ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఎన్నికల కమిషన్ పని






### ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు..
## రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష

- తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం
- ఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడు
- ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజాధనం వృథా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదే పదే చెబుతున్న ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని, తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఫార్మా - మిగతా3లో

# ఎత్తిపోతలు ఎప్పుడు?




- గోదావరి జలాశయాలు నిండేదెప్పుడు?
- ఎగువ నదిలో ఎట్టకేలకు వరద ఉధృతి..
- ఒడిసి పట్టుకోవడంలో మీనమేషాలు!
- వృథాగా సముద్రంలో కలిసిపోతున్న జలాలు
- ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరు వరకే నీటి పంపింగ్
- అక్కడి నుంచి రంగనాయక, మల్లన్న, కొండపోచమ్మలకు ప్రారంభం కాని ఎత్తిపోతలు
- మలకపేట, అప్పర్ మానేరుకూ మొదలవ్వని పంపింగ్ ప్రక్రియ
- గోదావరి పరీవాహకంలో మొత్తం 57 జలాశయాలు
- మొత్తం 419.81 టీఎంసీల సామర్థ్యానికి గాను కేవలం 191.69 టీఎంసీలే నిల్వ

హైదరాబాద్

వర్షాకాలం ప్రారంభమై రెండున్నర నెలల తర్వాత ఎట్టకేలకు ఎగువ గోదావరి వరదెత్తింది. నదీ పరీవాహకంలో కురుస్తున్న భారీ వర్షాలతో సింగూరు ప్రాజెక్టు నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. పరీవాహకంలోని జలాశయాలన్నీ అడుగంటిపోయి ఉండగా, ఎప్పటికప్పుడు పంపుల ద్వారా ఎత్తిపోసి నిల్వ చేసుకోకపోవడంతో వరద జలాలన్నీ వృథాగా సముద్రంలో కలిసిపోతున్నాయి. జలాల ఎత్తిపోతలో మీనమేషాలు లెక్కిస్తున్న అధికార యంత్రాంగం.. ఎల్లంపల్లి జలాశయం నుంచి మేడారం, అక్కడి నుంచి మిడ్‌మానేరు జలాశయానికి - మిగతా3లో

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్..



- ఎన్డీయే తరఫున బరిలోకి
- తమిళనాడు ఓబీసీ నేతను ఎంపిక చేసిన బీజేపీ
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం.. గవర్నర్‌గా విశేష అనుభవం
- ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సీపీ బాధ్యతలు



## ఎస్ఐఆర్ అసలు రంగును బయటపెడతాం

- దేశం ఎక్కడ ఓట్ల చోరీ జరిగినా అడ్డుకుంటాం
- అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగింది
- ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదు
- బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదు
- ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## కశ్మీరులో మరో మేఘ విస్ఫోటం..



- విరిగిపడిన కొండచరియలు
- కథువాలో ఆకస్మిక వరదలు
- ఏడుగురి మృతి, ఐదుగురికి గాయాలు
- జోధ్ ఘాటీ గ్రామానికి ఇతర ప్రాంతాలతో రాకపోకలకు అంతరాయం

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమ సంఘం జనగామ జిల్లా

**జనగామ,ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన సంక్షేమ ఫలాలు అందించాలి జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ లోని స్థానిక భగత్ సింగ్ చౌక్ వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యమకారులు గండి నాగరాజు ,వంగ భీమ్ రాజ్ ,మంతెన మణికుమార్ ,పాల్గొని ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి ఉద్యమాల్లో పాల్గొని ప్రాణాలు సైతం కోల్పోయిన అమరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారుల ఉద్యమ సమయంలో ఎన్నో లాఠీ దెబ్బలు ,కేసులను లెక్కచెయ్యకుండా పోరాడి నేటికి కూటికి లేకుండా కోర్టుల చుట్టూ తిరుగుతూ కుటుంబాలను సైతం పట్టించుకోకుండా ఉద్యమమే ఊపిరిగా పోలీసులకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమకారుల కుటుంబాలను పాలక పక్షాలు గుర్తించాలని ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 250 గజాల స్థలం ఉద్యమకారుల పిల్లలకు గవర్నమెంట్ జాబు గుర్తింపు కార్డులను బస్సు రైల్వే పాసులను ఉద్యమకారుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ను ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ను ప్రతి సంవత్సరం కేటాయించాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుల పిల్లలకు చదువు విద్యను ఉద్యోగాలను కల్పించేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని వేడుకున్నారు, ముందుగా తెలంగాణ ఉద్యమ అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలోతెలంగాణ ఉద్యమకారులు బైరు బాబు, జీ వై కృష్ణ , కరాటే సలీం, పెదొజ్జు జగదీష్, శివ కృష్ణ, ముక్క స్వామి,అనంతుల ఆంజనేయులు, కోలిపాక నర్సింహులు, బోట్ల సాయి, పిడుగు ఆశీర్వాదం,




కొయ్యడ శ్రీనివాస్, మాటూరి భరత్ గౌడ్,ముక్క వెంకటయ్య, నల్ల వినోద్, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 17 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన లెంకలి సత్తమ్మకు 13500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి భర్త నర్సింలుకు అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

## శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా



**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుని వేషధారణలో మూడున్నర నెలలు బాబు బైరి స్వరాన్స్ యాదవ్ చాలా గొప్పగా వేష అలంకరణ శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోపిక వేషధారణలో చిన్నారి

# జనగామ అమ్మ ఫౌండేషన్









**జనగామ,ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ఈరోజు పి మధు ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఈరోజు పుట్టినరోజు సందర్భంగా రుద్రమదేవి వృద్ధాశ్రమం శామీర్పేట్ నందు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజుగారు మాట్లాడుతూ పి మధు పుట్టినరోజు సందర్భంగా తన స్నేహితులు ఎల్ఐసి స్టాఫ్ తో అందరూ రుద్రమదేవి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములై అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో యువత ప్రజలు భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు మీ మీ పరిసర ప్రాంతాల్లో నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలి తీర్చి పెళ్లిరోజు పుట్టినరోజు సందర్భంగా ఏదైనా గాని ఒక పూట ఆకలి తీర్చాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో రుద్రమదేవి వృద్ధాశ్రమం నిర్వాహకులు దేవేందర్, లక్ష్మణ్ ఉస్మాన్ మరియు పి మధు స్నేహితులు నరేష్ ఆంజనేయులు విశాల్ కమలాకర్ కృష్ణారెడ్డి శ్రీనివాస్ చరణ్, సిద్ధులు సృజన రాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## వీవర్స్ కాలనీ నందు కృష్ణాష్టమి వేడుకలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది



**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ఈ రోజు శ్రీ బాలభక్త ఆంజనేయ స్వామి శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానం,వీవర్స్ కాలనీ నందు కృష్ణాష్టమి వేడుకలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బత్తిని వెంకటేష్, కోశాధికారి యెనగందులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బిట్ల నాగేంద్రబాబు (చిన్న) ఉపాధ్యక్షులు దోర్నాల యాదగిరి మరియు కమిటీ సభ్యులు బత్తిని కిషోర్, కొండ శ్రీను, రచ్చ సత్యనారాయణ, పిట్టల సురేష్,రచ్చ శివ,కొండ కిరణ్ మరియు కాలనీ పెద్దలు శ్రీరామ్ శ్రీనివాస్,బొంతపల్లి నాగరాజు, గుర్రం నాగరాజు, బిర్రు నరేందర్,కుందారపు బైరినాథ్,కూడికల లక్ష్మీనారాయణ,ముకుందం మరియు కాలనీ చిన్నారులు తదిదరులు పాల్గొన్నారు

## పోచమ్మ దేవాలయంలో ఘనంగా బోనాలు



**జనగామ,ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని పోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళా భక్తులు పరమాన్నంతో బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమం కృష్ణ, వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు నిడిగొండ కృష్ణ, రాములు, వెంకటేష్, ముత్యాలు, కేశవులు, వెంకటయ్య, నరసింహులు, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొని భక్తులకు సౌకర్యాలు కల్పించారు. భక్తులు శ్రీకాంత్, స్వాతి, ఈశాన్విత కూడా పాల్గొన్నారు

# ఆక్రమణకు గురైన ఐతన కుంట

**పొంచి ఉన్న ప్రమాదం**

**ముత్యాలమ్మ నగర్ పంచాయతీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ**

**వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**మణుగూరు, ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం:** సింగరేణి సి టైప్ కాలనీకి ఎదురుగా ఉన్న ఐతన కుంట అక్రమానికి గురైనది. సింగరేణి సివిల్ కార్యాలయం ప్రహరీ గోడ మరియు అనేక గృహ సముదాయాలు కుంటలోనే ఆక్రమించి నిర్మించారు. దీని కారణంగా ప్రమాదం పొంచి ఉన్నదని సిపిఎం మండల కమిటీ పేర్కొన్నది. ఆదివారం సిపిఎం సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ పంచాయతీ పరిధిలో సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐతనకుంట అలుగును సైతం ఆక్రమించారని తెలిపారు. కుంటలో 150 వరకు ఇండ్ల నిర్మాణాలు జరగడం కారణంగా వరద ఒత్తిడి గురై ఇండ్లు కూలే ప్రమాదం ఉందన్నారు వరద ప్రవాహానికి చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చెరువులో వ్యర్థపదార్థాలు పేరుకుపోవడం కారణంగా నీరు కలుషితమైనయని అన్నారు. పశువులు కూడా తాగలేనంతగా చెత్తచెదారం వ్యర్థ పదార్థాలు పేరుకుపోయాయని అన్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కుంటలో నిర్మించిన ఇండ్లను తొలగించాలని ఐతన కుంటను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ముత్యాలమ్మ నగర్ మరియు సంతోష్ నగర్ గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగనీరు రోడ్లపైనే ప్రవహిస్తుందన్నారు సీసీ రోడ్ల కాంట్రాక్టర్లకు లాభాలు, మరియు ప్రజా ప్రతినిధులకు పర్సంటేజ్ కొరకే నిర్మించారు తప్ప ప్రజలకు ఉపయోగం లేదన్నారు. కొన్ని ప్రాంతాలలో నివాస గృహాలకు ఎత్తులో సిసి రోడ్డు నిర్మించడం కారణంగా మురుగనీరు ఇండ్లలో నిలిచిపోయిందన్నారు కొన్ని ప్రాంతాలలో సిసి రోడ్లను నివాస గృహాలకు కిందికి నిర్మించడంతో రోడ్లపైనే మురగనిరు నిలిచిపోతుందన్నారు. దీని కారణంగా ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని



అన్నారు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని బ్లీచింగ్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, బొల్లం రాజు, తోట పద్మ, పల్లపు నాగేశ్వరరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం బోనాల పండగ ఉత్సవం.



**జనగామ,ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ నియోజకవర్గం ప్రజలకు అందరికి గ్రామ దేవతల శ్రావణ మాస బోనాల పండుగ ఉత్సవ శు భాకాంక్షలు. డా పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గం ప్రజలందరికీ ఆ గ్రామదేవతల దీవెనలు ఆశీస్సులు నిండుగా ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ జనగామ నియోజకవర్గం ప్రజలకు, అందరికీ గ్రామ దేవతల శ్రావణ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు శివసత్తుల ఆటలు పాటలు పోతరాజుల విన్యాసాలతో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయం ఉట్టిపడేలా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ బోనాల పండుగ ఉత్సవం బోనాల పండగ ఉత్సవం పోచమ్మ దేవత అంటువ్యాధుల నుండి రక్షణ పెద్దమ్మ దేవత అందరి క్షేమం ఎల్లమ్మ దేవత గ్రామాలకు రక్షణ మాంకాలమ్మ దేవత కష్టాల నుండి రక్షణ పోలేరమ్మ దేవత దుష్ట శక్తుల నుండి రక్షణ ముత్యాలమ్మ దేవత పంటలకు రక్షణ మైసమ్మ దేవత పొలిమేర రక్షణ జనగామ నియోజక వర్గం ప్రజలందరికి గ్రామ దేవత ల శ్రావణ మాస బోనాల పండగ ఉత్సవ శు భాకాంక్షలు మీ డా,,పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యే

# జనగామ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు







**జనగామ,ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు పాలమాకుల లక్ష్మి కృష్ణ ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా ఆదివారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల జనగామ ధర్మాకంచ, చమన్, గుండ్లగడ్డ కాలనీ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జనగామ ధర్మాకంచ కాలనీ నుండి గుండ్లగడ్డ వరకు ఈ కార్యక్రమం జరిగింది హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం లో జనగామ పట్టణ 14 వార్డ్ మాజీ కౌన్సిలర్ పేర్ని స్వరూప ఆంజనేయులు, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు మని, బింరాజు మరియు జనగామ, భువనగిరి, చేర్యాల, కమిటీ సభ్యులు మరియు ధర్మాకంచ కాలనీ భక్తులు తదితరులు పాల్గొన్నారు

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పోరాటయోధుడు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య సంతాప సభకు హాజరైన పాయం

**మణుగూరు, ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అశోక్ నగర్ లో గల కిన్నెర కళ్యాణ మండపంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పోరాటయోధుడు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య సంతాప సభకు హాజరై నివాళులు అర్పించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ భావోద్వేగానికి గురై నాకు రాజకీయ గురువు అయోధ్య అని 6 తారీకు బీసీ రిజర్వేషన్ కొరకు పార్టీ ఆదేశాల మేరకు ఢిల్లీలో ఉన్నాను అయోధ్య మరణ వార్త తెలియగానే దిగ్భ్రాంతికి లోనయ్యానని అయోధ్యను కడసారి చూడలేదన్న బాధ జీవితాంతం ఉంటుందని అయోధ్య అలుపెరుగని పోరాటం చేశారని కార్మికుల పట్ల, అసంఘటిత కార్మికుల పట్ల, రైతుల పట్ల ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అయోధ్య. సమస్య ఎక్కడున్నా సరే ఆ సమస్యను తీర్చేంతవరకు పోరాడే వాడు, నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ బలరాం నాయక్, విశ్వనాథం, షాబీర్ భాష, భాగం హేమంతరావు, పుల్లారెడ్డి, మౌలానా, మున్నా లక్ష్మికుమారి, హనుమంతరావు, దండి సురేష్, నెల్లూరి నాగేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సింగరేణి ఏరియా జియం దుర్గం రామచంద్ర, ఎస్ఓ టు జియం శ్రీనివాస చారి, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, మీడియా మిత్రులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# నర్సారెడ్డి పై చర్యలకు రంగం సిద్ధం.

**క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి.**
**విచారణకు 4 మెన్ కమిటి వేసిన మల్లు రవి**
**కమిటీకి కన్వీనర్ గా శామ్ మోహన్ మరియు ముగ్గురు సభ్యులు**
**పది రోజుల్లోపు నిర్ణయం**



**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 17.గజ్వేల్** కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పై దాడి చేసిన డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పై చర్యలు తప్పవు అని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి గారు అన్నారు. ఆదివారం గాంధీభవన్ గజ్వేల్ లో జరిగిన సంఘటనపై సుమారు గంట 45.నిమిషాలపాటు వాడి వేడిగా చర్చించారు. ఒక క్రమశిక్షణ కలిగిన దళిత నాయకుడి పై ఇలా దాడి చేయడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు. విచారణ కోసం శ్యామ్మోహన్ కన్వీనర్ గా ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ వేసి పదిరోజుల్లోపు నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి ములుగు మాజీ ఎంపీపీ వెంకటరామిరెడ్డి ములుగు మండల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్తా, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కృపాకర్, బాబా, రాజు గౌడ్, సింగం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మైనం పల్లి జోలికి వస్తే ఒక్కొక్కని తాట తీస్తాం

**చెట్టుమీద కొంగ.. నర్సారెడ్డి దొంగ అని నినాదాలు**
**అసలు కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి కి సంబంధమే లేదు**




**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 17.కొండపాక మండల్** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు జోలికి వస్తే ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని, ఒక్కొక్క నిది పాట తీస్తాము, పండబెట్టి తొక్కుతాము అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం గారు మరియు ఐఎన్ టీ యూసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గారు హెచ్చరించారు. మండలం వెల్కట్టా క్రాస్ రోడ్ వద్ద డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి దిష్టి బొమ్మను చెప్పులతో కుట్టుకుంటూ వూరేగించి దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కాపాడుతూ కార్యకర్తలకు అండగా ఉండే ప్రజా నాయకుడు మైనంపల్లి హనుమంత్ రావు గారు అన్నారు. అయనగురించి తప్పుగా మాట్లాడడం సిగ్గు చెటన్నారు. నర్సారెడ్డి కోవర్ట్ రాజకీలు చేస్తూ కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులతో హనుమంత్ రావుగారి ప్రతిష్టకు భంగం కల్పించాలనే పిచ్చి ఆలోచనలు చేస్తున్నాడని అలాంటివి మానుకోవాలని లేకుంటే ప్రజా గ్రహానికి లోను కాక తప్పదని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ నరసింగరావు ఎన్ఎస్ యూఐ జిల్లా కార్యదర్శి భాను, ఆత్మ కమిటీ మెంబర్స్ ఆకారం శ్రీనివాస్, దుంపలపల్లి శ్రావణ్, తిమ్మారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు సింగోజు బ్రహ్మం, మండల్ సీనియర్ నాయకులు నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల్ వైస్ ప్రెసిడెంట్ కుంచెం రవి, నాయకులు కిషన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.


# జనగామ పట్టణంలోని రెండో వార్డు సాయి రెసిడెన్సి ప్రాంతంలో మొక్కలు నాటిన యువకులు

**జనగామ,ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ పట్టణంలోని రెండో వార్డు సాయి రెసిడెన్సీ ప్రెసిడెంట్ స్కూల్ వెనకాల జనగామ పట్టణానికి చెందిన గో గ్రీన్ ఉద్యమం చేపడుతున్న పంతం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో యువకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం కోసం 10,000 చెట్లను నాటడం నాటడం కోసం పథకం రూపొందించామని తెలిపారు. ఈ చొరవ గురించి వివరిస్తు గో గ్రీన్ జనగాం అనేది పంతం సాయి ప్రసాద్ స్థాపించిన ఒక ఉద్వేగభరితమైన పర్యావరణ ఉద్యమం, దీని లక్ష్యం తెలంగాణలోని జనగాం మరియు చుట్టుపక్కల 10,000 చెట్లను నాటడం అటవీ నిర్మూలన, కాలుష్యం మరియు వాతావరణ మార్పుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చొరవ భవిష్యత్ తరాలకు శాశ్వతమైన ఆకుపచ్చ పాదముద్రను సృష్టించడం. ఇది కేవలం తోటల పెంపకం కాదు - ఇది చర్యకు పిలుపు, ప్రకృతిని పునరుద్ధరించడానికి, గాలి నాణ్యతను మెరుగుపరచడానికి మరియు మన పొరుగు ప్రాంతాలకు పర్యావరణ సమతుల్యతను తిరిగి తీసుకురావడానికి సమాజం నడిపే ప్రయత్నం లక్ష్యం వ్యక్తులు, సంఘాలు మరియు సంస్థలను స్థిరమైన హరిత పద్ధతుల వైపు సమీకరించడం ద్వారా జనగాం లో 10,000 స్థానిక చెట్లను నాటడం, పెంచడం మరియు నిలబెట్టడం ప్రకృతి మరియు అభివృద్ధి కలిసి నడిచే నమూనా హరిత పట్టణంగా జనగాంను మార్చడం కమ్యూనిటీ ద్వారా ఆధారితం పాఠశాలలు మరియు స్థానిక యువజన సంఘాల నుండి పౌర సంస్థలు మరియు స్వచ్ఛంద సేవకుల వరకు, గో గ్రీన్ అనేది ఒక సమిష్టి లక్ష్యం నాటిన ప్రతి మొక్క ఆశ, స్థితిస్థాపకత మరియు సమాజ స్ఫూర్తికి చిహ్నం ఈకార్యక్రమంలో పంతం వసంతలక్ష్మి సిద్ధార్థ సాయి,చరణ్ తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక దళిత నేతని ముద్ర వేస్తూ నిందిస్తున్న ఆంధ్రజ్యోతి నీవెంటనే బ్యాన్ చేయాలి..

**సీనియర్ నాయకురాలు శిరీష ఆకినపల్లి.**



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** పేదరికంలో మగ్గిపోతున్న బిడ్డల జీవితాలలో వెలుగులు నింపి,ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మార్గదర్శి, గురుకులాల వ్యవస్థ ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి ఎంతోమందికి ఆదర్శంగానిలుస్తూ యువతకు ఎల్లప్పుడూ ఐకాన్ గా ఉన్న బి.ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పై కుల వివక్ష చూపిస్తూ దళిత నేతగా ముద్రించడం మీఅహంకారానికి నిదర్శనం.! ఇటేటు రమ్మంటే ఇల్లంతా నాదే అన్నట్టు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినంక కూడా ఏబీఎన్ ఛానల్ ని తెలంగాణలో ఇంకా ఆంధ్ర వార్తలు విరివిగా ఇష్టారీతిగా ప్రచారం చేస్తున్న,ఇంతవరకు బ్యాన్ చేయకపోవడం కేసీఆర్ గొప్పతనం..పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ఎందుకని కేసీఆర్ మిమ్మల్ని ఏమనకుండా ఉంటే ఏబీఎన్ కమ్మ కులపు రాధాకృష్ణ,ఆంధ్రుల చెప్పులు మోస్తూ తెలంగాణ ప్రజల మీద ఆంధ్ర పరిపాలనని తిరిగి రుద్దే ప్రయత్నం చేస్తున్న హోస్ట్ వెంకట కృష్ణ ను వెంటనే విధుల నుండి తొలగించి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .

# సరవ్వ బాగున్నావా.. ఆప్యాయంగా పలకరించిన ప్రణవ్

**- కూరగాయలు అమ్ముకునే సరవ్వ బాగోగులు అడిగి తెలుసుకున్న ప్రణవ్.**
**- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా?**
**- సరవ్వ కు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ప్రణవ్.**



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** హుజురాబాద్-జమ్మికుంట ప్రధాన రహదారిపై అయ్యప్ప స్వామి ఆలయ పరిసరాల్లో కూరగాయలు అమ్ముకుంటున్న ఓ అవ్వను చూసి ఆప్యాయంగా పలకరించారు ప్రణవ్.శనివారం రాత్రి జమ్మికుంటకు వస్తున్న క్రమంలో అవ్వను చూసి కార్ ఆపి ముచ్చటించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు..కూరగాయల వ్యాపారంలో ఆదాయం,రాబడి ఎంత ఉంది,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగారు.అనంతరం కూరగాయలు కొనుగోలు చేశారు.ఏదైనా సమస్య ఉంటే తెలియజేస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి .




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** హుజురాబాద్ బతుకమ్మ సొల్ల సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని సందీప్ అనే యువకుడు మృతిచెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, మార్చురీలో సందీప్ మృతదేహాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇస్తూ, సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన...




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** జమ్మికుంట పట్టణంలోని దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ చాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ విజేత రెడ్డి 100 మంది రోగులకు చాతి సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు,చాతి ఎక్స్-రే, స్పైరోమెట్రీ,ఈసీజీ లాంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ విజేత రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు ఎస్ విజేత రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ పి కిరణ్ గౌడ్,తిప్పని హేమంత్ గౌడ్, హాస్పటల్ సిబ్బంది వినీత్, సంపత్ రావు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతియుత వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ మహేష్. బి. గితే**

**రాజన్న సిరిసిల్ల (సామాన్యుడి అస్త్రం):** శాంతియుత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని రాజన్న జిల్లా ఎస్పీ మహేష్. బి. గితే సూచించారు. భద్రత, బందోబస్తు కొరకు గణేష్ ఆన్లైన్ నమోదు విధానం, తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వహకులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనలు... 1. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. 2. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 3. నిర్దేశించిన సమయనికి నిమార్జనం పూర్తి చేయాలి. 4. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. 5. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. 6. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి. 7. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 8. మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. 9. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. 10. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. 11. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. 12. గణేష్ మండపాల వద్ద మద్యం



సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. 13. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. 14. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ వంద గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా వంద కి సమాచారం అందించలని సూచించారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.

**గణేష్ మండపాల నిర్మాణంలో భద్రత, నియమనిబంధనలు తప్పనిసరి**

**గుండాల సీఐ యల్. రవీందర్**

**సామాన్యుడి అస్త్రం, గుండాల ఆగస్టు, 17 :-** తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి, జిల్లాలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వహకులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని గుండాల సీఐ యల్. రవీందర్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు:**

1.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. 2.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 3.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. 4.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. 5.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. 6.మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. 7.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 8.మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేను ఏర్పాటు చేయరాదు. 9.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. 10.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేయాలి. 11.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే




విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం. 12.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. 13.అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులను లేదా 100 నంబర్‌ను సంప్రదించాలి.

# పిఎస్ హెచ్ ఎం ఏ రాష్ట్ర ఎన్నికల అధికారిగా నూతి మల్లన్న









**తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల హెడమాస్టర్స్ అసోషియేషన్ ఎన్నికల అధికారిగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లన్న ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బి. మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు,**

**సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17,** తెలంగాణ రాష్ట నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించుటకు గాను ఈ నియామకం చేయటం జరిగిందన్నారు. తనను రాష్ట్ర ఎన్నికల అధికారిగా నియమించటం పట్ల నూతి మల్లన్న సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర కార్యావర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం రోజు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలను నూతి మల్లన్న విజయవంతంగా నిర్వహించి పలువురి ప్రశంసలు అందుకున్నారు .అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు బి.మురళీధర్, రచ్చ మురళి తో పాటు ఎన్నికల అధికారి నూతి మల్లన్నను కూడా వివిధ జిల్లాల నుండి విచ్చేసిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులతో బాటు రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు,

# అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం జిల్లా నాయకులు శ్రీధర్

**సామాన్య అస్త్రం (ఆగస్టు 17),**జూలూరుపాడు:అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అన్న పాపానికి సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో అర్హులకు కాకుండా అనరుహులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం అర్హులను విస్మరించడం సిగ్గుచేటని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయితేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకత్వం తీవ్రంగా ప్రచారం చేస్తుంది ఇది సరైనది కాదని ఈ పేరుతో పార్టీ ఫిరాయింపులకు గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకత్వం పాల్పడుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంలో అర్హులందరికీ ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ అడిగిన పాపానికి మండల కార్యదర్శిని మండల నాయకులను అరెస్టు చేసి తన పర్యటన కొనసాగించడం దుర్మార్గమని ఎప్పటికైనా ఎమ్మెల్యే అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లేనిపక్షంలో అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అర్హులతో పోరాటాలు నిర్వహిస్తామని అలానే గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు శానిటేషన్ పనులు పడకేసాయని స్థానిక సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తే నిధులు లేవనే సాకుతో ఇవాళ వర్షాకాలం కనీసం వీధిలైట్లు బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లే పరిస్థితి లేదని ఆయన అన్నారు అరెస్ట్ అయిన సిపిఎం నాయకులు పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు బోడాభిమిత్ర మాలోత్ రాములు ఊర్ల వెంకటేశ్వర్లు వలమల దానయ్య




సీతారాములు పార్టీ మండల నాయకుడు తదితరులు పాల్గొన్నారు


## వెలిచాల ప్రజా కార్యాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

**ఆది శ్రీనివాస్ ను సన్మానించిన వెలిచాల రాజేందర్ రావు..**




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** కరీంనగర్ లో జరిగిన పలు వివాహాది కార్యక్రమాలకు హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొత్తపల్లి లో ఉన్న వెలిచాల ప్రజా కార్యాలయాన్ని ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ కు వెలిచాల రాజేందర్ రావు స్వాగతం పలికారు. వారిని ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. వెలిచాల రాజేందర్ రావు ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ తో పలు అంశాలపై చర్చించారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ మేరకు కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ యంత్రాంగాన్ని అన్ని విధాలా సమాయత్తం చేస్తున్నామని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని, ఇందుకు ఒక ప్రత్యేక స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నామని ఆది శ్రీనివాసకు రాజేందర్ రావు వివరించారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలపై కూడా రాజేందర్ రావు చర్చించారు.

## కాంటేశ్వర్ ఇస్కాన్ వేడుకల్లో శివాని నృత్య కళాశాల విద్యార్థులు



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** నిజామాబాద్ కంటేశ్వర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శివాని నృత్య కళాశాల గురువు నవనీత గౌడ్ ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. నిర్వాహకులు చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రామానందరాయ గౌరదాస్, ఆదాసు స్వామి యాదవ్, సితాయి చందు ప్రభు, బలరాం ప్రభు, రామానంద్ గౌసే ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## లేళ్ల గోపాల్ రెడ్డి గారిని పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్




మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి జూలూరుపాడు మండలానికి చెందిన సీనియర్ నాయకులు శ్రీ లేళ్ల గోపాల్ రెడ్డి గారు ఇటీవల రెండు కాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా, వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారు పడమటి నరసాపురంలోని వారి స్వగృహంలో గోపాల్ రెడ్డి గారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గోపాల్ రెడ్డి గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## విజయోత్సవ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల



**(సామాన్యుడి అస్త్రం తెలుగుదినపత్రక: డిస్టిక్ స్టాప్ రిపోర్టర్)** కొమరోలు మండలం, అక్కపల్లె గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వీరాభిమానులు దాసరి హరినాథ్, మారె రమణ లు 2024 ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా, తాము తిరుమలకు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకుంటామని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరుకున్నారు. తమ మొక్కు తీర్చుకుందుకు ఆదివారం ఉదయం అక్కపల్లె గ్రామంలోని శ్రీ రాముల వారి ఆలయం నుండి తమ పాదయాత్రను ప్రారంభించగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని పూలమాల శాలువాలతో సన్మానించి పాదయాత్రలో పాల్గొని వారికీ సంఘీభావం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ బిజ్జం రవీంద్రారెడ్డి, బిజ్జాల తిరుమల రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మరియు సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేసిన రాందాస్ నాయక్





**ఇచ్చిన మాట నెరవేర్చుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**175 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, 10. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**

**జూలూరుపాడు: (ఆగస్ట్ 17 సామాన్యుడు అస్త్రం)** మండల పరిధిలోనే పడమట నర్సాపురం గ్రామ రైతు వేదిక నందు ఈరోజు నిర్వహించిన ఇందిరమ్మ పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొని లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రతీది అంచలంచులుగా నెరవేరుస్తూ వెళ్తున్నానని, రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు కృషి చేస్తున్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో వైరా నియోజకవర్గ ప్రజలకు న్యాయం కురుస్తున్నానని అన్నారు. ఎన్నడు లేనట్టుగా రిజర్వాయర్ నుంచి సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభించి కెనాల్ ప్రాజెక్టుల ద్వారా జూలూరుపాడు, ఏనుకూరు, వైరా, తనికెళ్ల, కొనిజర్ల, సింగరేణి మండలాలలో కెనాల్ ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లను రెండు విడతలలో విడుదల చేశామని, రుణమాఫీ ని కూడా చేశామని, పది సంవత్సరాల నుంచి కెసిఆర్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా రాలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వచ్చిన 19 నెలలోనే అనేకమందికి రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే అని అన్నారు, ఉచిత బస్సు కూడా ఇచ్చామని రైతులకు వరి ధాన్యాలు గిట్టుబాటు ధర ఇచ్చి అధికంగా 500 రూపాయలు బోనస్సు కూడా ఇస్తున్నామని అన్నారు. నిరుపేద సామాన్యుడి కళ కలగానే మిగలకుండా అంచలంచలుగా నెరవేస్తున్నామని అన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో ఈరోజు పాపకొల్లు, మాచినేని పేట, బేతలపాడు, కాకర్ల, అన్నారు పాడు, ఈ గ్రామాల నుంచి లబ్ధిదారులకు 175 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, 10 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

# రెవిన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి దేవాలయాల భూములు , ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ చేయాలి.







**సెయింట్ జార్జ్ స్కూల్ చేసుకున్న అక్రమ, ఇల్లీగల్ లీజును రద్దు చేయాలి.**

**రామాలయం, వీరబ్రహ్మేంద్రస్వామి మరియు ప్రభుత్వ భూలల్ల కెల్లి తీసిన రోడ్డును మూసి వేయాలి.**

**ఏ.ఐ.ఎఫ్.బి ఆధ్వర్యంలో స్కూల్ బస్సులను అడ్డుకుంటాం.**

**శ్రీ సచ్చిదానంద స్వామి ట్రస్ట్ ల పేరుతో వస్తున్న డబ్బులపై సమగ్ర విచారణ చేయాలి.**

**ఏ.ఐ.ఎఫ్.బి డిమాండ్ .**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** శ్రీ సచ్చిదానంద స్వామి (రామాలయం) ట్రస్టు భూములు, వీరబ్రహ్మేంద్రస్వామి భూములు మరియు ప్రభుత్వ భూముల నుండి క్రిస్టియన్ విద్యాసంస్థలు సెయింట్ జార్జ్ స్కూల్ కు, కొంతమందికి రియల్ స్టేట్ వ్యాపారానికి రోడ్డుకు 99 సంవత్సరాలకు 98 లక్షలకు అక్రమంగా లీజుకు ఇవ్వడం పై అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూములను సందర్శన చేయడం జరిగింది.అనంతరం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, బండారి శేఖర్ లు మాట్లాడుతూ శ్రీ సచ్చిదానంద స్వామి (రామాలయం) ట్రస్టు కమిటీకి సంబంధం లేకుండా హిందు దేవాలయలు భూములు నుండి క్రిస్టియన్ విద్యాసంస్థ సెయింట్ జార్జ్ స్కూల్ కు ఏరకంగా లీజుకు ఇస్తారని ప్రశ్నించారు. ట్రస్టు పేరుతో దేవాలయాల భూముల ల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. లీజుకు ఇచ్చిన దానిలో ప్రభుత్వ భూములు ఉన్నాయని ప్రభుత్వ భూములు లీజుకు ఇవ్వడానికి వీరు ఎవ్వరిని, తీసుకోవడానికి వారు ఎవ్వరిని ప్రశ్నించారు. లీజు ఇచ్చిన వారిపై మరియు లీజు తీసుకున్న వారిపై ల్యాండ్ గ్రాబింగ్, క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. శ్రీ సచ్చిదానంద స్వామి (రామాలయం) ట్రస్టు వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాలను డెవలప్ చేస్తామని డబ్బులు ఆశ చూపి దేవాలయల భూములు మరియు ప్రభుత్వ భూముల నుండి రోడ్డు తీయదాన్ని తీవ్రంగా ఖండించారు. దేవాలయాన్ని అభివృద్ధి చేయాలంటే దానికి ట్రస్టు ఉన్నది లేదంటే ప్రభుత్వం చేస్తుందని అన్నారు. రామాలయం భూములల్లో ఇన్ని అక్రమాలు జరుగుతున్న రెవిన్యూఅధికారులు నిమ్మకు నిరీత్తినట్లు ఉండటం సిగ్గు చెటని విమర్శించారు. రెవిన్యూ అధికారులకు కొంత మంది వ్యక్తులు పెద్ద ఎత్తున సబ్బులు ముట్టచెప్పినట్లు గుస గుసలు నడుస్తున్నాయని అన్నారు. అందుకే అధికారులు చూసి చూడనట్లు వ్యాహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ, దేవాలయాలు భూములు అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు ఏమి చేస్తున్నట్లు అనీ ప్రశ్నించారు. రోడ్డును మూసి వేసి సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు నుండి వెళ్ళే స్కూల్ బస్సులను అడ్డుకుంటామని హెచ్చరించారు. రోడ్డు మసివేస్తామని హెచ్చరించారు. అవసరమైతే సెయింట్ జార్జ్ స్కూల్ ముందు మరియు కలెక్టరేట్ ముందు కూడా ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, బద్రి నేత , ప్రశాంత్ కుమార్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, పార్టీ నాయకులు రామ్ మూర్తి, నర్సింగం, రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గం లో 40 వేల ఇందిరమ్మ ఇల్లు కట్టించాల్సిందే

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 40 వేల మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఒక్క ఇల్లు కూడా నిర్మాణం జరగకపోవడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు. ఆదివారం ఆయన ఇల్లంతకుంట గ్రామంలో నిరుపేద కుటుంబమైన కొమురక్క ఇంటికి వెళ్లి వారి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సమస్యలు చూసి తాను చలించిపోయానని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు హామీలు ఇస్తూ గొప్పలు చెప్పుకోవడం మానేసి, వెంటనే అర్హులందరికీ ఇళ్లు కేటాయించే ప్రక్రియను ప్రారంభించాలని కౌశిక్ రెడ్డి గారు కోరారు. “నియోజకవర్గంలో 40 వేల మంది అర్హులని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం వెయ్యి ఇళ్ల నిర్మాణం కూడా మొదలు పెట్టకపోవడం దారుణం అని ఆయన విమర్శించారు. ఇంకా ఎంతోమంది లబ్ధిదారులకు మొదటి దశ డబ్బులు కూడా జమ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, తూ.తూ మంత్రంగానే ఇళ్లు కట్టిస్తుందనే భయం ఉంది అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వేలాది నిరుపేద కుటుంబాలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాయని, వారికి వెంటనే ఇళ్లు కేటాయించి నిర్మాణం ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో 10వ తరగతి విద్యార్థి మృతి



**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )** ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలానికి చెందిన 10వ తరగతి విద్యార్థి కర్ణ అనారోగ్యంతో మృతి చెందింది. రాచర్ల మండలంలోని గురుకుల పాఠశాల నుంచి ఆగస్టు 14న తీవ్ర జ్వరంతో కర్ణ వెలగలపాయలోని తన నివాసానికి వచ్చింది. అప్పటినుంచి విద్యార్థికి తన అమ్మమ్మ ఆసుపత్రులలో చికిత్స అందిస్తుండగా కర్ణ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. ఉన్నట్టుండి శనివారం విద్యార్థి పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కర్ణ మృతి చెందింది. గురుకుల పాఠశాలలో సరైన వసతులు మరియు సరైన సమయంలో వైద్య సదుపాయం అందకపోవడం వల్లే విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

## కొండవీటి వాగు మళ్లింపుతో గ్రామాలకు ముప్పు:

**వైసిపి ఇన్చార్జ్ ఆరోపణ**



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్** మంగళగిరి నీరుకొండ గ్రామ ప్రాంతాన్ని పరిశీలించిన వైసీపీ ఇన్చార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి రాజధాని కట్టడాల కోసం కొండవీటి వాగు మళ్లింపు వల్ల వరద నీరు గ్రామాలను ముంచుతోందని ఆరోపించారు. దీనివల్ల కాజా, చిన్న కాకాని, నంబూరు, పెద్దకాకాని గ్రామాల్లోని సుమారు 70000 ఎకరాల పంట నీట మునిగిందని, గత సంవత్సరం కూడా నీరుకొండ ప్రాంతం పూర్తిగా మునిగిపోయిందని ఆయన తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి)

**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )**



ప్రకాశం జిల్లా,రాచర్ల మండలం ఆకవీడు గ్రామంలో సింగంరెడ్డి రంగస్వామి రెడ్డి కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## (కంభం పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ మరియు ఎస్ఐ. )





**(సామాన్యుడి అస్త్రం తెలుగు దీనపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశంజిల్లా కంభం మండలం కంభం పట్టణంలోని స్థానికపలు వీధుల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని కంభం సర్పంచ్ పల్నాటి.బోడయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంభం సర్కిల్ సిఐ కె.మల్లికార్జున్, కంభం మండలం ఎస్సై బి.నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజలకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వర్షం దాటికి నేలకొరిగిన విద్యుత్ స్థంబాలు యుద్ధ ప్రాతిపధికన పునరుద్ధరణ



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :** ఎడతెరిపి లేకుండా పడిన వర్షానికి నేలకొరిగిన విద్యుత్ స్థంబాలను పరవాడ జేఎన్ పీసి ఏపిఈపిడిసిఎల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపధికన పునరుద్ధరించారు. పరవాడ మండలం ఈపి బోనంగి పంచాయతీ బొద్దపువానిపాలెం దుర్గమాంబ ఆలయం సమీపంలో ఆదివారం తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షపునీటి ప్రవాహానికి కోతకు గురై హెచ్ టి, ఎల్ టి కి చెందిన రెండు విద్యుత్ స్థంబాలు కూలిపోవడం జరిగింది. జేఎన్ పీసి పరవాడ సెక్షన్ ఏడిఈ కనకారావు ఆదేశాలు మేరకు లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ నేతృత్వంలో స్థానిక సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ సహకారంతో ఈపి బోనంగి లైన్ మేన్ పి కోటేశ్వర్రావు దగ్గరుండి సిబ్బంది మరియు క్రేన్ సహాయంతో నేలకొరిగిన విద్యుత్ స్థంబాలను పునరుద్దరించి బొద్దపువానిపాలెం, ఎన్టీఆర్ కాలనీ, జగనన్న కాలనీలకు విద్యుత్ అంతరాయం లేకుండా చేసారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తక్షణమే స్పందించి నేలకొరిగిన విద్యుత్ స్థంబాలను పునరుద్ధరణ చేసి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టిన పరవాడ జేఎన్పిసి ఏపిఈపిడిసిఎల్ అధికారులకు, లైన్ మేన్ కోటేశ్వర్రావుకు సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేసారు.

# కళ్ళుండి చూడలేని కబోధి కౌశిక్ రెడ్డి.. వొడితల ప్రణవ్

- నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు.
- పలు గ్రామాల్లో మొదలైన ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశాలు.
- దఫల వారిగా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు.
- సంక్షేమం,ఆదర్శవంతమైన పాలన కాంగ్రెస్ విధానం

**తేదీ 17/8/25 సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం** హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని,మొదటి విడతలో భాగంగా ఇప్పటికే 3,500 ఇళ్లు మంజూరు అయ్యాయని,కౌశిక్ రెడ్డి సొంత మండలం వీణవంకలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తై గృహ ప్రవేశాలు చేస్తున్నారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు సారయ్య నిర్మించుకుంటున్న ఇంటిని ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో డబుల్ బెడ్ రూంల పేరుతో కాలయాపన చేసి ఒక్క ఇళ్ళు కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా,కనీసం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచలేని స్థితిలో ఉండి ఇప్పుడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి దఫాల వారిగా వారికి సహాయం చేస్తుంటే ఆది చూసి ఓర్వలేని కౌశిక్ రెడ్డి ప్రజలను సోషల్ మీడియా వేదికగా అయోమయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు ప్రణవ్.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దఫల వారిగా అర్హులైన అందరికీ ఇళ్ళు ఇస్తామని ఇప్పటికే చెప్పామని కళ్ళుండి చూడలేని స్థితిలో కౌశిక్ రెడ్డి ఉన్నాడనీ దుయ్యబట్టారు.ప్రభుత్వం పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని,ప్రజా సమస్యలు పట్టించుకొని కౌశిక్ రెడ్డి ప్రజల పట్ల కపట ప్రేమ నటిస్తున్నాడని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇందిరమ్మ ఇళు ...లబ్ధిదారుడు సారయ్య..**

65 ఏళ్ల నుండి పాత ఇంట్లో ఉంటున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యిందని,ఇన్ని సంవత్సరాల నా కోరిక ఇందిరమ్మ ఇళ్ళ ద్వారా నిజమైందని,మొదటి విడతగా అందాల్సిన బిల్లు కూడా పడ్డదని దీనికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు సారయ్య.ఇందిరమ్మ ఇంటితో పాటు తనకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని,సన్నబియ్యం ఇస్తున్నారని,మా ఇంటి వారికి మహాలక్ష్మికి పథకం ద్వారా ఉచిత బస్ సౌకర్యం





అందిస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇళ్లు పూర్తయ్యాక గృహ ప్రవేశానికి ప్రణవ్ ను ఆహ్వానిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2025, సెప్టెంబర్ 1 నుంచి లెటర్స్ రెడ్ బాక్స్ ఉండదన్న వార్త తెలిశాక కలిగిన దుఃఖం...

**సామాన్యుడి అస్త్రం,కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ..**

సెలవు.. ఇక సెలవు అంటున్న ఉత్తరాల ఎర్ర డబ్బా దశాబ్దాలుగా నిస్వార్థంగా నిశ్శబ్దంగా నిశ్చలంగా విశ్వసనీయంగా సేవలు అందించిన భావోద్వేగాల నేస్తం ఇక కనిపించదు. మన ముత్తాతలు, తాతలు, నాన్నల కాలం నాటినుంచి మన ఇళ్లకు దగ్గరలోనో, వీధి చివర్ల లోనో,పోస్ట్ ఆఫీస్ దగ్గర అభిమానం తో ఎదురు చూసిన నెచ్చెలి. ప్రేమలు ఆత్మీయత తో కూడిన వార్తలు మోసుకొస్తూ, తీసుకు వెళ్తూ సంధాన కర్తగా, సేవలు అందించిన స్నేహశీలి . ఆశల కబుర్లు మోసుకు వచ్చి మనస్సుల్లో సంతోషాల పంచిన మిత్రుడు నేను ఇక కనిపించను అంటే ఎలా ఉంటుందో ఊహించటం కష్టం . అది తెలియని ,చెప్పలేని బాధ.

ఒకటా, రెండా చెప్పటానికి. సుదూర తీరాలలో ఉన్న బంధువులు, మిత్రులకు మన ఇంటిల్లిపాది విషయాలను మోసుకు వెళ్ళింది.అలాగే తీసుకు వచ్చింది. శుభ వార్తలు, పెళ్లి శుభా లేఖలు, పరీక్షా ఫలితాలు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగం వచ్చిందనే తియ్యని కబురు ఇలా ఎన్నో మోసిన సమ్మోహన పెట్ట ..ఎర్ర డబ్బా..కాదు కాదు..మన జీవనం కు లింకు లంకె కదా...ప్రేమికులకు హృదయ స్పందన... సరిహద్దు సైనికులకు తమ వారి నుంచి వచ్చే ఒక శ్వాస అయింది కదా. అప్పుడప్పుడు కన్నీటి వార్తలను కూడా దిగమింగి చేర్చింది. ఒక్కసారి చేతి ముని వేళ్ళతో తనలో జార విడిచిన తరువాత తిరుగు సమాధానం వచ్చే వరకు వేచి చూడని వారు ఉండరు కదా బాబూ వీధి మూలన ఉన్న డబ్బాలో ఈ ఉత్తరం కాస్త వేసి రామ్మా ..అల్లుడు దగ్గర నుంచి ఉత్తరం ఏమైనా వచ్చిందా...అబ్బాయి ఏమన్నా ఉత్తరం రాశాడా..ఈ మాటలు పాత సినిమాల్లో నే వినిపిస్తాయి.కనిపిస్తాయి. అంతే కదా. ఇక ఆకాశవాణి, దూరదర్శన్, దిన, వార పత్రికలు అన్నీ తమ శ్రోతలు, ప్రేక్షకులు, పాఠకులకు కూడా జాబులు.. జవాబులు కార్యక్రమాలు,, శ్రోతల ఉత్తరాలు వంటి శీర్షికలు కు పేర్లు మార్చుకోక తప్పదు మరి కాలం మారి కార్డు, ఇన్లాండ్ లెటర్ ,కవర్ అన్నీ మాయం. ఇవి లేక పోతే ఇక అవి వేసే ఎర్ర డబ్బా అవసరం పోయింది. అంతే ఇప్పుడు ఈ డబ్బా మాయం. మనము మరచి పోవటం కష్టమే.

ఎందుకంటే ఇది మన హృదయ స్పందన గా ఉండేది కదా...లోహపు పెట్టే కానీ మనిషి తనం నింపుకున్నది. పైగా అందరి కష్టసుఖాలు, సంతోషాలు అభిప్రాయాలు అత్యంత గోప్యంగా మోసిన పెట్టె . మామూలిది కాదు.. కవుల కలాల్లో , సినిమాల్లో , సాహిత్యం లో భాగమైంది కదా. ఇక అన్నీ పోస్ట్ చేయని ఉత్తరాలే . జీవన ప్రయాణం లో భాగమైన పెట్టే కదా...ఎలా మరచి పోగలం సాధ్యమా. సెప్టెంబర్ ఒకటి నుంచి కంటికి కనిపించక పోవచ్చు కానీ మన తరం జీవించి నంతా కాలం మన హృదయాల్లో మాత్రం పదిలం కదా. ఏ సృజన శీలి సృష్టించా రో తెలియదు కానీ...చుక్క నీరు లోపలికి పోదు. గాలివాన కదపలేదు.



కుంభవృష్టి అయినా, జోరు వర్షం అయినా ముసురు పట్టినా, కొద్దిచెమ్మ కూడా తగల నివ్వదు. తల్లి సంక న చంటిపిల్లలు ను పెట్టుకుని కాపాడినట్లు చూస్తుంది. గాలికి బెదరదు.ఎగరదు. దానిలో కార్డు, ఇన్లాండ్ లెటర్, కవర్ వేయటం ఒక సరదా. వాటిని తీస్తున్నప్పుడు చూడటం అదో సరదా.

# ‘జోర్దార్’ పత్రిక బాగోతం గుట్టురట్టు.

- ఆర్ఎన్ఐ నిబంధనలను ఉల్లంఘిస్తూ పీడీఎఫ్ పత్రిక నిర్వహణ
- సంచిక, సంపుటి వివరాలు ఉండవు.. అడ్రస్ ఉండదు..
- కేవలం క్లిప్పింగ్‌లు పోస్టు చేస్తూ అరాచకం
- కొన్నాళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులపై నిరాధార వార్తలు
- పరువు, ప్రతిష్టలకు భంగం కలిగిస్తూ వేధింపులు
- ఉపాధ్యాయుడి లిఖిత పూర్వక ఫిర్యాదుతో వెలుగులోకి...
- రావుల రాజేశం, సాంబమూర్తిలపై కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు

**సామాన్యుడి అస్త్రం ఉమ్మడి వరంగల్ జిల్లా :** పత్రిక ప్రచురించాలంటే అనేక నిబంధనలు పాటించాలి... కేంద్ర ప్రభుత్వ అనుమతులు ఉండాలి.. పాత్రికేయ ప్రమాణాలను అనుసరించాలి. కానీ అవేమీ లేకుండా కేవలం బ్లాక్‌మెయిల్ చేయడమే లక్ష్యంగా ‘వార్తలు’ రాస్తూ.. ప్రభుత్వ అధికారులను, సగటు ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్న ‘సోకాల్డ్ జర్నలిస్టుల’ గుట్టు రట్టయింది. వేధింపులు శృతి మించుతుండటంతో బాధితుల ఫిర్యాదుతో పోలీసులు వారి ఆట కట్టించారు. ‘జోర్దార్’ పేరుతో పీడీఎఫ్ పత్రిక నడుపుతున్నట్టు షో చేస్తూ నిరాధార వార్తలు రాస్తూ ఉద్యోగుల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న సాంబమూర్తి, రావుల రాజేశం అనే ఇద్దరు వ్యక్తులపై సుబేదారి పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల్లోకి వెళ్లితే.. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన రావుల రాజగోపాల్‌రెడ్డి గతంలో వరంగల్ డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ ప్రోగామింగ్ ఆఫీసర్(ఏపీవో)గా పనిచేశారు. ఈ క్రమంలో రాజగోపాల్‌రెడ్డితో పాటు డీఈవో జ్ఞానేశ్వర్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ యాకూబ్‌రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ చందు, సీనియర్ అసిస్టెంట్ నందకిషోర్,డి.సి.ఈ.బి. సెక్రటరీ కృష్ణమూర్తి తదితరులను టార్గెట్ చేస్తూ ‘జోర్దార్’లో కొన్ని రోజులుగా నిరాధార వార్తలు రాస్తున్నారు. ఎలాంటి ఆధారాలు, వివరణలు లేకుండా ఆయా ఉద్యోగుల పరువు, వ్యక్తిత్వాలకు భంగం కలిగించే విధంగా గాలి వార్తలు ఇస్తున్నారు. ఎవరు ఆరోపించారో తెలియజేయకుండా, ఆధారాలేమిటో చూపకుండా ఏది తోస్తే అది వార్తలుగా రాస్తున్నారు. అంతేకాకుండా ఆయా వార్తల క్లిప్పింగ్‌లను వాట్సాప్ గ్రూపుల్లో స్వయంగా పోస్టు చేస్తూ, ఇతరులచే పోస్టులు చేయిస్తున్నారు. పత్రిక పూర్తి స్వరూపం విడుదల చేయకుండా, దురుద్దేశపూర్వకంగా వార్తలను వండి కేవలం క్లిప్పింగ్‌లను మాత్రమే పెడుతున్నారు. జోర్దార్ అనే పత్రిక అడ్రస్‌ను, దాని ఆర్ఎన్ఐ నెంబర్‌ను పేర్కొనకుండా, సంచిక, సంపుటిల సంఖ్యను తెలియజేయకుండా పత్రిక పేరుతో కరపత్రంలా విడుదల చేస్తున్నారు. ఇలా చేయడం ఆర్ఎన్ఐ నిబంధనలను, పాత్రికేయ ప్రమాణాలకు పూర్తి విరుద్ధం. తనపైన, తమ అధికారిపైన ఇష్టారాజ్యంగా వార్తలు రాస్తూ వ్యక్తిత్వాన్ని డ్యామేజీ చేస్తుండటంతో బాధితులు ... జోర్దార్ ఎడిటర్‌గా చెప్పుకుంటున్న రావుల రాజేశంను, విలేకరిగా చెప్పుకుంటున్న సాంబమూర్తిని సంప్రదించగా బాధ్యతారాహిత్యంగా జవాబు ఇచ్చారు. దీంతో విధి లేని పరిస్థితుల్లో బాధితుడు సుబేదారి పోలీసులను ఆశ్రయించారు. జోర్దార్ పత్రిక పేరుతో వేధింపులకు గురిచేస్తున్న వైనంపై ఆర్ఎన్ఐ నిబంధనలను ఉటంకిస్తూ శనివారం (16%-08-%25) రోజున లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిరాధార వార్తల క్లిప్పింగ్‌ల ఆధారాలను సమర్పించారు. తనకు న్యాయం చేయాలని, పత్రిక పేరుతో ఉద్యోగులను, అధికారులను వేధింపులకు గురిచేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అసలైన పాత్రికేయుల ప్రతిష్టను మసకబారేలా చేస్తున్న అక్రమార్కుల ఆట కట్టించాలని కోరారు. దీంతో ప్రాథమిక విచారణ జరిపిన ఇన్‌స్పెక్టర్ రంజిత్ శనివారం రాత్రి ఐటీ చట్టం (352 బీఎన్ఎస్, 67ఐటీఏ%-2000-%2008) ప్రకారం రావుల రాజేశం, సాంబమూర్తిలపై కేసులు నమోదు చేశారు.

# ఆర్టీసీ స్పెషల్ బాదుడు!

ఎల్లారెడ్డి : ఒకవైపు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరోవైపు ప్రత్యేక రోజుల్లో అడ్డగోలుగా టికెట్ల ధరలు పెంచి అందినకాడికి దోచుకుంటున్నది. ముఖ్యంగా పండుగ సందర్భంగా ఆర్టీసీలో పెరిగిన రద్దీని ముందే పసిగట్టిన అధికారులు.. స్పెషల్ పేరుతో ప్రత్యేక బాదుడుకు తెరలేపారు. పల్లెవెలుగు బస్సులను ప్రత్యేకంగా నడిపిస్తూ ప్రయాణికులను నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎల్లారెడ్డి బస్టాండ్ నుంచి బాలానగర్ వెళ్లడానికి భవానీపేట్ గ్రామానికి చెందిన నవీన్ పల్లె వెలుగు బస్సు ఎక్కాడు. రూ.270 టికెట్ ఇవ్వడంతో ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కండక్టర్‌ను ఇదెక్కడి వడ్డింపు అని అడిగినా లాభం లేకుండా పోయింది. సూపర్ లగ్జరీ బస్సుకు రూ.250 ఉండగా.. పల్లెవెలుగు స్పెషల్ బస్సుకు 270 రూపాయలు తీసుకోవడం చాలా ఎక్కువ అని సదరు ప్రయాణికుడు ఆవేదన వ్యక్తంచేశాడు. పండుగల సమయంలో ఆర్డినరీ బస్సులను స్పెషల్ పేరుతో ప్రయాణికుల నుంచి ముక్కుపిండి డబ్బులను వసూలు చేస్తున్న ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.

## ఈ రోజు ఒక ప్రత్యేకమైన ఆహ్వానం అందింది నాకు ఇదొక ప్రత్యేకమైన అనుభూతి.

కే.టీ.ఆర్




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** ప్రతి అమ్మాయి తన వివాహానికి నాన్న ఆశీర్వాదం, అన్నయ్య అండ కావాలని కోరుకుంటుంది.కానీ నా చెల్లి తన నాన్న, అన్నయ్యను కోల్పోయిన తర్వాత ఆ లోటును తీర్చమని నన్ను పిలిచింది.ఆమె ఆహ్వానం నాకు కేవలం ఆహ్వానం కాదుఅది నా మీద ఉంచిన నమ్మకం, ఒక అన్నయ్యపై ఉంచిన ఆశ. ఆ ఆడబిడ్డ ఆహ్వానం నా మనసును కదిలించింది. ఆమె కోరికను గౌరవించడం నా బాధ్యతగా, కర్తవ్యంగా భావించాను నికార్సయిన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ బలం, బలగం.

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేశారు. కరోనా విపత్తు సమయంలో వారు మరణించారు. ఆ తర్వాత ఆ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వారి కుమారుడు ధ్యానబోయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. తాను చనిపోయిన తన అవయవాలు జీవన్ దాన్ కు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించాను...

ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినది.ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయి.. మనందరికీ ఒకటే కుటుంబం అని.

చెల్లెలు నవిత-సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయాణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. మీకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇస్తున్నాను.

## జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతంలోనీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా బోనాలు



**జనగామ,ఆగస్టు 17 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ ప్రాంతంలో పోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళా భక్తులు పరమాన్నంతో బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా కాలనీ వాసులు ఓరుగంటి ఉష మరియు వారి కమ్యూనిటీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరితో పాటు మా ట్రాన్స్ కమిటీ అందరం కలిసి అమ్మ వారికి బోనాలు సమర్పించి వడిబియ్యలు పోసి అమ్మ వారికి మొక్కలు చెల్లించుకుంటు గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలి అని మనసుపూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మరియు భక్తులు పాల్గొని బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది

## నాగులవంచ రైల్వేస్టేషన్ పునఃప్రారంభం

మధిర : ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని ఖమ్మం-విజయవాడ ప్రధాన రైలు మార్గంలో చరిత్ర కలిగిన నాగులవంచ రైల్వేస్టేషన్‌ను ఇటీవల ముసివేశారు. రైల్వేస్టేషన్ మూసివేత వలన ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఈ ప్రాంత ప్రజలు రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుకెళ్లారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు శనివారం రైల్వే ఉన్నత అధికారులు రైల్వే స్టేషన్ ఎత్తివేతను నిలిపివేస్తూ జీవో జారీచేశారు. వారి ఆదేశాల మేరకు ఖమ్మం రైల్వే కమర్షియల్ డిపార్టుమెంట్ అధికారి శ్రీనివాసులు ఆదివారం రైల్వేస్టేషన్‌ను పునఃప్రారంభిచారు. ప్రయాణికుల కోసం టికెట్ బుకింగ్ ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ క్లర్క్‌గా శేష్ కుమారిని నియమించారు.

# ఎత్తిపోతలు ఎప్పుడు?

-మొదటిపేజీ తరువాయి

పంపింగ్‌ను మాత్రమే ప్రారంభించడం గమనార్హం.

**మిడ్ మానేరుకు తరలింపులో తీవ్ర ఆలస్యం**

మిడ్‌మానేరు నుంచి ఎగువన ఉన్న అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ జలాశయాల్లోకి నీళ్లను ఎత్తిపోసే ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. వాస్తవానికి శ్రీరామ్‌సాగర్‌కు గత మూడు రోజులుగా భారీ వరద వస్తున్నా ఫ్లడ్ ఫ్లో కెనాల్ (ఎఫ్‌ఎఫ్‌సీ) ద్వారా గ్రావిటీతో మిడ్‌మానేరు జలాశయానికి నీళ్లను తరలించడంలో తీవ్ర ఆలస్యం జరిగింది. ఆదివారం సాయంత్రం ఎల్‌ఎఫ్‌సీ ద్వారా 10,000 క్యూసెక్కులను విడుదల చేయగా, ఇంకా ఆ నీళ్లు మిడ్‌మానేరుకు చేరుకోలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నంది పంప్‌హౌస్ ద్వారా 12,600 క్యూసెక్కులను మేడారం రిజర్వాయర్‌లోకి, అక్కడి నుంచి గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా అంతే నీళ్లను మిడ్‌మానేరు జలాశయంలోకి ఎత్తిపోస్తున్నారు. నంది, గాయత్రి పంప్‌హౌస్‌లలో చెరో ఏడు చొప్పున మొత్తం 14 పంపులుండగా, చెరో 4 పంపులతో నీళ్లను పంపింగ్ చేస్తున్నారు. దీంతో మిడ్‌మానేరు జలాశయం నిల్వ సామర్థ్యం 27.5 టీఎంసీలకు గాను 11.13 టీఎంసీలకు చేరింది.

**మిడ్ మానేరు నుంచి ఎప్పుడు?**

మిడ్‌మానేరు నుంచి నీళ్లను ఏకకాలంలో సమాంతరంగా అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌తో పాటు మరో లింక్ ద్వారా మలకపేట, అప్పర్ మానేరుకు ఎత్తిపోసేందుకు వీలుండగా, ఇంకా ఆ ప్రక్రియను ప్రారంభించలేదు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఈ ఆన్‌లైన్ రిజర్వాయర్లలో ప్రస్తుతం నిల్వలు అడుగంటిపోయి ఉన్నా పంపింగ్ ప్రారంభించకపోవడం గమనార్హం.

**ప్రాజెక్టులకు వరద ఇలా..**

రాష్ట్రంలో మంజీరపై ఉన్న సింగూరు ప్రాజెక్టుకు శనివారం సాయంత్రం 6 గంటలకు 31,412 క్యూసెక్కుల వరద రాగా, ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి 28,357 క్యూసెక్కులకు తగ్గిపోయింది. జలాశయం నిల్వ సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 20.37 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 43,244 క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న నిజాంసాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 17.8 టీఎంసీలు కాగా, 49,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో ప్రస్తుతం నిల్వలు 12.88 టీఎంసీలకు చేరాయి. ఇక గోదావరి ప్రధాన పాయపై ఉన్న శ్రీరామ్‌సాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, ప్రాజెక్టుకు 1.51 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో నిల్వలు



66.23 టీఎంసీలకు పెరిగాయి. మరో రెండురోజుల్లో శ్రీరామ్‌సాగర్ గేట్లు ఎత్తే అవకాశం ఉంది.

**అప్పుడే కడెం, ఎల్లంపల్లి గేట్లు కిందకి..**

కడెం నదిపై ఉన్న కడెం ప్రాజెక్టుకు వస్తున్న వరద ప్రవాహం శనివారంతో పోల్చితే ఆదివారానికి 1.33 లక్షల క్యూసెక్కుల నుంచి 4,632 క్యూసెక్కులకు తగ్గిపోవడంతో గేట్లను కిందికి దించేశారు. జలాశయం గరిష్ట నిల్వ సామర్థ్యం 4.7 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.17 టీఎంసీల నిల్వలను కొనసాస్తూ 299 క్యూసెక్కులను కాల్వకు విడుదల చేస్తున్నారు. శ్రీరామ్‌సాగర్, కడెంకి దిగువన గోదావరి ప్రధాన పాయపై ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చే వరద సైతం 2.15 లక్షల క్యూసెక్కుల నుంచి 28,460 క్యూసెక్కులకు పడిపోవడంతో గేట్లను మూసివేశారు. జలాశయం నిల్వ సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా 18.31 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 12,600 క్యూసెక్కులను మేడారం రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తున్నారు. అక్కడి నుంచి గాయత్రి పంప్‌హౌస్ ద్వారా 9,390 క్యూసెక్కులను మిడ్‌మానేరు రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నారు. మిడ్‌మానేరు నుంచి నీళ్లను ఎత్తిపోస్తే అనంతగిరి రిజర్వాయర్ కింద 40వేల ఎకరాలు, రంగానాయకసాగర్ కింద 1.10 లక్షల ఎకరాలు, మల్లన్నసాగర్ కింద 2.96 లక్షల ఎకరాలు, కొండపోచమ్మసాగర్ కింద 2.85 లక్షల ఎకరాలు, అప్పర్ మానేరు కింద 16,085 ఎకరాలకు ప్రస్తుత ఖరీఫ్‌లో సాగునీరు అందే అవకాశం ఉంది.

**కృష్ణా జలాశయాలు కళ కళ**

కృష్ణా పరీవాహకంలో రాష్ట్రంలో మొత్తం 649.53 టీఎంసీల సామర్థ్యంతో 30 రిజర్వాయర్లుండగా, 584.65 టీఎంసీల నిల్వలతో అన్నీ జలకళను సంతరించుకున్నాయి. కానీ గోదావరి పరీవాహకంలో మొత్తం 419.81 టీఎంసీల సామర్థ్యంతో 57 జలాశయాలుండగా, కేవలం 191.69 టీఎంసీల నిల్వలతో వెలవెలబోతుండటం గమనార్హం. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో నీళ్లను నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో 33.18 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని రాష్ట్రం తాత్కాలికంగా కోల్పోయింది. సింగూరు జలాశయానికి ఏ క్షణంలోనైనా గండిపడవచ్చనే హెచ్చరికలున్న నేపథ్యంలో 21 టీఎంసీలకు మించి నీళ్లను నిల్వ చేయడం లేదు. కాగా నీటి నిల్వలకు అవకాశం ఉన్న జలాశయాలూ ఖాళీగా ఉండడం గమనార్హం.

# ఆందోళనకరంగా ఆత్మహత్యలు

**హైదరాబాద్:** దేశంలో ఆందోళనకర స్థాయిలో ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. అత్యధికంగా ఆత్మహత్యలు నమోదవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉండటం గమనార్హం. దేశంలో 2018 నుంచి 2022 వరకు నమోదైన ఆత్మహత్యల వివరాలను నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) వెల్లడించింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో 2018లో 7,845 మంది ఆత్మహత్యలు చేసుకోగా, 2019లో 7,675, 2020లో 8,058, 2021లో ఏకంగా 10,171 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2022లో ఆ సంఖ్య 9,980గా నమోదైంది. ఐదేళ్లలో 43,729 మంది ఆత్మహత్యలు చేసుకోగా ఏటా సగటున 8,746 మంది ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. వీరిలో ఆర్థిక, కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో క్షణికావేశంలో ప్రాణాలు తీసుకున్న విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారు. ఇటీవల రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానమిచ్చింది. దక్షిణాది రాష్ట్రాల్లో ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలోని తొలి ఐదు రాష్ట్రాల జాబితాలో తెలంగాణతో పాటు కేరళ, తమిళనాడు కూడా ఉండడం గమనార్హం. కాగా 2023 నుంచి 2025 వరకు జరిగిన ఆత్మహత్యల వివరాలను ఎన్‌సీఆర్‌బీ వెల్లడించలేదు.

**దేశంలో ఐదేళ్లలో 7.62 లక్షల ఆత్మహత్యలు**

ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం 2018లో దేశవ్యాప్తంగా 1,34,516 ఆత్మహత్యలు (రేటు 10.2) నమోదు కాగా, 2022లో ఆ సంఖ్య 1,70,924 (రేటు 12.4)గా నమోదైంది. ఆందోళనకర స్థాయిలో ఈ ఐదేళ్లలో మొత్తం 7,61,648 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంటే దేశంలో లక్ష జనాభాకు సగటున 11.26 రేటుతో ఆత్మహత్యలు నమోదయ్యాయన్న మాట. లక్ష జనాభాను పరిగణనలోకి తీసుకొని లెక్కలేస్తే సిక్కిం రాష్ట్రంలో అత్యధికంగా ఐదేళ్లలో సగటున 37.5 రేటు నమోదైంది. 26.42 రేటుతో ఛత్తీస్‌గఢ్ తర్వాతి స్థానంలో ఉంది. మూడో స్థానంలో కేరళ (25.44)ఉండగా, నాలుగో స్థానంలో (23.3) తెలంగాణ, ఐదో స్థానంలో తమిళనాడు (21.8) ఉన్నాయి.

**నిరుద్యోగం, కుటుంబ సమస్యలూ కారణం..**

నిరుద్యోగం, కుటుంబ సమస్యలు, మానసిక ఒత్తిడి



ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా గుర్తించగా.. పంటలు సరిగా పండక పోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు. మానసిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య కూడా దేశంలో ఏయేటికాయేడు పెరుగుతోంది. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కలిపి మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడిన వారి సంఖ్య 2018లో 10,134 మంది ఉంటే 2022లో ఆ సంఖ్య 14,600గా నమోదైంది. తెలంగాణలో ఐదేళ్లలో 2,590 మంది మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. కాగా కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్‌లలో ఆత్మహత్యల రేటు అధికంగా ఉండగా, లక్షద్వీప్‌లో అతి తక్కువగా నమోదైంది.

**ఆత్మహత్య ఆలోచనల నుంచి మళ్లిస్తున్న టెలి మానస్**

చిన్న సమస్యను సైతం పెద్దగా ఆలోచించి ఆత్మహత్య వైపు అడుగువేసే ధోరణి పెరుగుతుండడంపై కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యను నివారించేందుకు వీలుగా 2022 అక్టోబర్‌లో 'నేషనల్ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రాం (టెలి%-%మానస్)'ను ప్రారంభించింది. ప్రస్తుతం దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 53 టెలి మానస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. మొబైల్ యాప్, వీడియో కన్సల్టేషన్ సౌకర్యాలు కూడా అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణలోని ఎర్రగడ్డ మానసిక వైద్య ఆసుపత్రిలో మానస్ కేంద్రం ఏర్పాటు చేయగా, ఈ కేంద్రానికి ఇప్పటివరకు 1,61,477 ఫోన్‌కాల్స్ వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఫోన్ రాగానే మానసిక నిపుణులు బాధితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, ఆత్మహత్య ఆలోచనల నుంచి దూరం చేస్తున్నట్లు వివరించింది. దేశ వ్యాప్తంగా 53 టెలీ మానస్ కేంద్రాలకు ఇప్పటి వరకు 24.52 లక్షల కాల్స్‌ను వచ్చాయి.

## రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ధ్వజం

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో బీహార్‌లో కోట్ల రూపాయలతో కాంగ్రెస్ ప్రకటనలు ఇస్తుంది. తెలంగాణ రైతులకు, ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందించేందుకు మాతరం డబ్బులు లేవు. కానీ వేరే రాష్టాల్లో కోట్ల రూపాయలతో ప్రకటనలకు సర్కార్ సొమ్ము ఖర్చు చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. నాడు పాఠశాలలు మొదలైన నాడే పాఠ్యపుస్తకాలు ఇచ్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. కాంగ్రెస్ పాలనలో పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా పాఠ్యపుస్తకాల జాడలేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భోజనానికి పైసలు లేవు. కేజీబీవీలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలకు



నిధులు లేవు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం ఎక్స్-రే మిషిన్లు రిపేర్ చేయించడానికి డబ్బులు లేవు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడానికి రూపాయలు లేవు. తెలంగాణ రాష్ట్రంలోని పత్రికలకు, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు లేవు. కానీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా కోట్ల రూపాయల తెలంగాణ ప్రజల సొమ్మును బీహార్ ఎన్నికల ప్రకటనల కోసం రేవంత్ సర్కార్ ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే సబిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చారిత్రక భవనానికి రాజసం ఉట్టిపడేలా..

-మొదటిపేజీ తరువాయి

ఇనుమడింపజేసేలా పచ్చిక బయళ్లు లేకపోవటం వెలితిగా ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ప్రధాన భవనానికి అతి చేరువలో ఉన్న ఇతర భవనాలను తొలగించి.. కొంచెం దూరంగా, క్రమపద్ధతిలో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ్యులు, మండలి సభ్యులు, వీఐపీలకు ఆ భవనంలో చాలినన్ని వసతులు లేవని, అందుకు ప్రత్యేకంగా మరో భవనం నిర్మించి వసతులు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రోడ్లు, భవనాల శాఖ ఓ బృహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తోంది.

**ఉద్యానవన శాఖ స్థలాన్ని సేకరించి..**

శాసన మండలి కూడా శాసనసభ ఉన్న ప్రధాన భవనంలోకే మారనుంది. ఇప్పటికే పాత అసెంబ్లీ హాల్‌కు పూర్తిస్థాయిలో మరమ్మతు చేసి పునరుద్ధరించారు. ప్రస్తుతం జూబ్లీహాలు వెనకవైపు కొనసాగుతున్న మండలి ప్రాంగణాన్ని ఖాళీ చేయనున్నారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తాన్ని రీమోడలింగ్ చేయబోతున్నారు. ఇందుకోసం ఉద్యానవన విభాగం ఆదీనంలోని స్థలాలను సేకరించి దానికి మరోచోట ప్రత్యామ్నాయ స్థలాన్ని ఇచ్చి ఇక్కడ నుంచి తరలించాలని నిర్ణయించారు. అలా సేకరించిన నర్సరీ, ఉద్యానవన స్థలాలను కొత్త నిర్మాణాలకు వాడబోతున్నారు. జూబ్లీహాలు భవనానికి కూడా వారసత్వ హోదా ఉండటంతో దానిని తొలగించే వీలులేదు. దీంతో ఆ భవనాన్ని రీమోడలింగ్ చేయబోతున్నారు. దాని చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాలను కూడా వినియోగించుకోనున్నారు. ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా భారీ పార్కింగ్ యార్డును రూపొందించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. సాధారణ పార్కింగ్ స్థలం వాహనాలకు సరిపోని పక్షంలో ప్రత్యేకంగా పార్కింగ్ టవర్‌ను నిర్మించే యోచనలో ఉన్నారు. మొత్తంమీద వాహనాలను ప్రధాన భవనం ఛాయల్లో పార్క్ చేయకుండా చేస్తారు. ఇక పార్టీల శాసనసభా పక్ష కార్యాలయాలు, ప్రింటింగ్ ప్రెస్ ఉన్న భవనాలు తొలగించి ఆ ప్రాంతాన్ని లాన్‌గా మార్చబోతున్నారు. ముందు వైపు, ఆ చుట్టు పక్కల ఎలాంటి ఇతర నిర్మాణాలు లేకుండా క్రమబద్ధం చేస్తారు.

**వాటికీ రీమోడలింగ్..**

ఇక పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం, జవహర్ బాలభవన్, హెల్త్ మ్యూజియంలు వినియోగంలో లేవు. వాటిని కూడా రీమోడలింగ్ చేయటం ద్వారా ఎలాంటి అవసరాలకు వినియోగించవచ్చనే విషయంలో ప్లాన్ చేస్తున్నారు. వీఐపీలకు, సందర్శకులకు వేర్వేరు ప్రధాన ద్వారాలు ఏర్పాటు చేయబోతున్నారు.

పార్లమెంట్‌లో ఉన్న సెంట్రల్ హాల్ మాదిరిగా ఇక్కడ కూడా అలాంటి హాల్ నిర్మాణం, అక్కడ శాసన సభ్యులు కలసి కూర్చుని మాట్లాడుకోవడానికి వీలుగా ఏర్పాట్లు, సమావేశాల నిర్వహణకు వినియోగించుకునేలా నిర్మాణం చేయనున్నారు. దీనికి సంబంధించి అధికారులు మూడు రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వీటిల్లో ముఖ్యమంత్రి ఆమోదించే ప్రణాళిక ప్రకారం త్వరలో నిర్మాణాలు ప్రారంభించనున్నారు.

## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి



-మొదటిపేజీ తరువాయి

ఇళ్ల నిర్మాణం నాణ్యతలో రాజీ పడొద్దన్నారు. "ఇప్పటికే హైదరాబాద్.. ఐటీ, ఫార్మా రంగాల్లో దూసుకెళ్తోంది. నిర్మాణం రంగంలోనూ దూసుకుపోతోంది. అంతర్జాతీయ విమానాశ్రయాలు, జాతీయ రహదారులు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తోంది. వరంగల్‌లో విమానాశ్రయం రాబోతోంది. ఆదిలాబాద్‌లోని డిఫెన్స్ ఎయిర్‌పోర్టును ప్రజా ఎయిర్‌పోర్టుగా మారుస్తున్నాం. ఎంఎంటీఎస్ రైళ్లను ఏసీ రైళ్లుగా మారుస్తాం. సాంకేతిక కారణాలతో మెట్రో పెండింగ్‌లో ఉంది. దాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం. సికింద్రాబాద్‌లో రూ.720 కోట్లతో రైల్వే పనులు చేస్తున్నాం. హైదరాబాద్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పూర్తి చేస్తాం"అని కిషన్‌రెడ్డి

## ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష

-మొదటిపేజీ తరువాయి



సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజాధనం వృథా అవుతోందన్నారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉటంకిస్తూ తాను రెండేళ్ల క్రితమే అసెంబ్లీలో ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించానని గుర్తుచేశారు. అయినా, రేవంత్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు పీఆర్ కోసం ఖర్చు చేసి, ఇప్పుడు తీవ్రమైన న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంటోందని, చివరికి అధికారులు కూడా దీన్ని అంగీకరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారు చేసిందని.. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. కొంతమంది తమ భూములు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రాగానే హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన ప్రతి ఎకరాన్ని తిరిగి రైతన్నలకు ఇస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు స్నేహితుల కోసం అవే భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వారిని నిండా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్మా సిటీ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో మౌలిక వసతుల కల్పనను ప్రారంభించినా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కనపెట్టి, ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పేరుతో భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్‌కు మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, దాంతో ప్రజలు, ముఖ్యంగా రైతులు నష్టపోతారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.

# శిశువులకు జన్మనిచ్చే రోబో

# చైనాలో పరిశోధకుల అద్భుత సృష్టి

**ప్రపంచంలో తొలి ప్రెగ్నెన్సీ రోబో ఇదే**
**వచ్చే ఏడాది చివరిలోగా ప్రొటోటైప్ రెడీ**

**న్యూఢిల్లీ :** చైనాలో పరిశోధకులు ప్రెగ్నెన్సీ హ్యూమనాయిడ్ రోబోను అభివృద్ధి చేస్తున్నారు. గర్భాన్ని ధరించడంతోపాటు కృత్రిమ గర్భంలో నవమాసాలు శిశువును మోసి, సురక్షితంగా ప్రసవించడం ఈ రోబో ప్రత్యేకత. ప్రపంచంలో తొలి 'ప్రెగ్నెన్సీ రోబో' ఇదే. సింగపూర్‌లోని నన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ జాంగ్ కిఫెంగ్ నేతృత్వంలో ఈ రోబోను అభివృద్ధి చేస్తున్నట్టు చైనా మీడియా వెల్లడించింది. నెలలు నిండకుండా జన్మించే శిశువుల సంరక్షణ కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఇంక్యుబేటర్ల కంటే ఈ రోబో చాలా భిన్నమైనది. గర్భాన్ని ధరించడం మొదలుకొని శిశువు జననం వరకు మొత్తం గర్భధారణ ప్రక్రియను ఈ రోబో అనుకరిస్తుంది. అంటే గర్భధారణ నుంచి ప్రసవం వరకు శిశువు పూర్తిగా హ్యూమనాయిడ్ రోబోలోని టెక్ గర్భంలో పెరుగుతుంది. ఈ ప్రాజెక్టులో కృత్రిమ గర్భ సాంకేతికత (ఆర్టిఫిషియల్ ఊంబ్ టెక్నాలజీ) ప్రధానమైనది. రోబో బొడ్డులో అమ్నియోటిక్ ద్రవంతో నింపిన కృత్రిమ గర్భం మానవ గర్భాన్ని అనుకరిస్తూ పిండం పెరుగుదలకు అనువైన పరిస్థితిని కల్పిస్తుంది. సహజంగా జన్మించే శిశువుకు జరాయువు (ప్లాసెంటా) ద్వారా పోషకాలు అందినట్టు ప్రెగ్నెన్సీ రోబోలో కృత్రిమ గర్భానికి జత చేసిన ట్యూబ్ ద్వారా శిశువుకు పోషకాలు అందుతాయి. కృత్రిమ గర్భ సాంకేతికత ఇప్పటికే పరిణితి చెందిన దశలో ఉన్నదని,



ఇప్పుడు దీన్ని రోబో ఉదరంలో అమర్చాల్సిన అవసరం ఉన్నదని, తద్వారా నిజమైన వ్యక్తి ఆ రోబోతో ఇంటరాక్ట్ అయి గర్భధారణకు, ఆ గర్భంలో పిండం పెరుగుదలకు వీలు కల్పించాల్సి ఉన్నదని డాక్టర్ జాంగ్ వివరించారు. నిజానికి ఇదేమీ పూర్తిగా కొత్త భావన కాదని, గతంలో కొందరు శాస్త్రవేత్తలు ఓ 'బయోబ్యాగ్'లో గొర్రెపిల్లను విజయవంతంగా పెంచారని, ఆర్టిఫిషియల్ ఊంబ్ ఆలోచనకు అప్పుడే బీజం పడిందని తెలిపారు. ప్రెగ్నెన్సీ రోబో ప్రొటోటైప్ (నమూనా) వచ్చే ఏడాది చివరి నాటికి సిద్ధమవుతుందని, అందుకు దాదాపు లక్ష యువాన్లు (రూ. 12.96 లక్షలు) ఖర్చవుతుందని అంచనా.

# మరో 15 రోజులే ఉన్నాయి..

# మా తలుపులు తెరిచే ఉంటాయి

**న్యూఢిల్లీ:** బిహార్ ముసాయిదా ఎన్నికల జాబితాలో సవరణలకు మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. అన్ని పార్టీలకు సమానంగా ఈసీ తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానులు ఉన్నా తమను సంప్రదించవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు సబంధించిన వివిధ అంశాలపై ఆదివారం మధ్యాహ్నం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రైవేసీని కాపాడాలన్నదే కారణమని సీఈసీ చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్‌ను ఎన్నికల కమిషన్ షేర్ చేయకపోవడంపై రాహుల్ గాంధీ సారథ్యంలోని పలు విపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవకతవకలు చోటుచేసుకోవడమే దానికి కారణమని తప్పుపట్టాయి. దీనిపీ సీఈసీ మాట్లాడుతూ, మెషీన్-రిడబుల్ ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి సుప్రీంకోర్టు 2019లో చాలా స్పష్టంగా చెప్పిందని, ఇందువల్ల ఓటర్ల ప్రైవసీకి భంగం కలుగుతుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొందని తెలిపారు. గత కొద్దిరోజులుగా పలువురు ఓటర్ల ఫోటోలు వాడుకుంటూ వాటిని మీడియాకు ఫార్వార్డ్ చేస్తుండటం చూస్తున్నామని, అలాంటప్పుడు మన తల్లులు, ఆడకూతుళ్ల ఫోటోలతో కూడిన సీసీటీవీ ఫుటేజ్‌ను కమిషన్ షేర్ చేయాలా? అని సీఈసీ




ప్రశ్నించారు.

**బెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌పై..**

పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎప్పుడు నిర్వహించాలనేది ఎన్నికల సంఘం నిర్ణయిస్తుందని, తగిన సమయంలో నిర్ణయాన్ని ప్రకటిస్తామని సీఈసీ తెలిపారు. ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఎన్నికల కమిషన్ పని అని ఒక ప్రశ్నకు సమాధానంగా జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

## మోదీ చాలా ప్రమాదకారి..

## గద్దె దింపాలి

సాసారాం: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారంనాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రశంసించడంపై



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రధాన మంత్రి 'చాలా ప్రమాదకర వ్యక్తి' అని, ఆయనను అధికారం నుంచి తొలగించాలని అన్నారు. బీహార్‌లోని సాసారాంలో ఆదివారంనాడు జరిగిన విపక్ష ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదని అన్నారు. దేశ స్వాతంత్ర్యానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొడగటం ఏమిటని ఖర్గే ప్రశ్నించారు. 'మీ వాళ్లెవరూ జైలుకు (స్వాతంత్ర్య పోరాటంలో) వెళ్లలేదు. ఉద్యోగాలు కావాలంటూ మీవాళ్లు బ్రిటిష్ వారికి దరఖాస్తులు చేసుకున్నారు. మేము వాళ్లతోనే ఉంటామని కూడా తెగేసి చెప్పారు. అలాంటి వ్యక్తుల పేర్లను ఎర్రకోట నుంచి ప్రధాని ప్రస్తావించడమంటే దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి ఆత్మలకు మీరెలాంటి సమాధానమిస్తారు' అని ఖర్గే నిలదీసారు. ఆ కారణంగానే ఆయన (మోదీ) చాలా ప్రమాదకరమైన వ్యక్తని తాను చెప్పగలనని అన్నారు. ప్రధాని మోదీని గద్దె దింపేంత వరకూ, బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వాన్ని తొలగించేంత వరకూ రాజ్యాంగానికి, ప్రజల హక్కులకు ముప్పు ఉంటుందని ఖర్గే అన్నారు. ప్రజల ఓట్లు, యువత ఉద్యోగాలు, రైతుల నుంచి ఎంఎస్‌పీని మోదీ దోచుకుంటున్నారని విమర్శించారు.

# భారత్‌కు మరో షాకిచ్చిన అమెరికా..

# ట్రంప్ ప్లాన్ అదేనా?


**ఢిల్లీ:** భారత్, అమెరికా మధ్య మాటల యుద్ధం కొనసాగు తున్న వేళ మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వాణిజ్య చర్చల కోసం భారత్‌కు రావాల్సిన అమెరికా బృందం ట్విస్ట్ ఇస్తూ.. తమ పర్యటనను రద్దు చేసుకుంది. ఈ మేరకు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. దీంతో, వారి తదుపరి పర్యటనపై సస్పెన్స్ నెలకొంది. వివరాల ప్రకారం.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా అ?ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్‌ను టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంతో భారత్‌పై అమెరికా భారీగా సుంకాల భారాన్ని మోపింది. ట్రంప్




ఇటీవల భారత్‌పై 50శాతం సుంకాలు విధించారు. పాత 25శాతం సుంకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. అదనపు 25% టారిఫ్‌లు ఈ నెల 27ను అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో సుంకాలు అమలులోకి రాకముందే.. అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపి మధ్యంతర ఒప్పందం చేసుకోవాలని ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో దీనికి సంబంధించి ఇప్పటికే ఇరు దేశాల ప్రతినిధుల మధ్య ఐదు దఫాలు చర్చలు జరిగాయి. ఆరో దఫా చర్చలకు అమెరికా ప్రతినిధులు ఈ నెల 25-29 మధ్య భారత్‌లో పర్యటించాల్సి ఉంది. ఈ దఫా చర్చల్లో భాగంగా.. వ్యవసాయం, పాడి పరిశ్రమ రంగాలకు సంబంధించిన చిక్కుముడులు వీడే అవకాశం ఉందని అందరూ భావించారు. అయితే, తాజాగా వారు ఆ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉంది. మరోవైపు.. చర్చలకు సంబంధించిన తదుపరి తేదీలను కూడా వారు వెల్లడించలేదు. దీంతో, మరోసారి ఇరు దేశాల మధ్య చర్చలు ఉంటాయా? లేదా? అనే సందిగ్ధత నెలకొంది. ఒకవేళ చర్చలు విఫలమైతే.. భారత్‌పై టారీఫ్‌ల భారం పడే అవకాశం ఉంది. కాగా, భారత్‌పై సుంకాలు విధించాలనే ఆలోచనతోనే ట్రంప్ ఇలా ప్లాన్ చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, భారత్‌ను టార్గెట్ చేసి ట్రంప్ సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ దేశ ప్రజలకు సూచనలు చేశారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆయన మరోసారి అమెరికాలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. ట్రంప్‌తో కూడా ఆయన భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య చర్చలు సఫలం అవుతాయా? అని అందరూ ఆసక్తికంగా ఎదురుచూస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

**న్యూఢిల్లీ :** వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించింది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్‌కు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో విశేష అనుభవం ఉంది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ




ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రానికి చెందిన అభ్యర్థిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి ఉంటారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో తాము విపక్షాలతో కూడా సంప్రదిస్తున్నామని, ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించాలని వారిని కోరుతున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభల్లో 786 మంది సభ్యులుండగా, ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడానికి కనీసం 394 ఓట్లు అవసరం. అయితే ఎన్డీఏ కూటమికి రెండు సభల్లో కలిపి 422 ఓట్లు ఉన్నాయి. దీంతో ఆ అభ్యర్థి ఎన్నిక నల్లేరు మీద బండిగా భావిస్తున్నారు. కాగా, ఇంతకుముందు ఉప రాష్ట్రపతిగా పనిచేసిన జగదీప్ ధన్‌ఖడ్ కూడా ఆ పదవికిలోకి రాకముందు గవర్నర్‌గా పనిచేశారు. ఈ ఎన్నికకు నామినేషన్ దాఖలుకు ఆగస్టు 21 ఆఖరు తేదీ. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖ నేతలు సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి దింపేందుకు సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కార్యాలయంలో సమావేశం కానున్నట్టు ఇండియా కూటమి తెలిపింది.

**'తమిళనాడు మోదీ'గా గుర్తింపు**

ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ 1957, అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. తమిళనాడులో ప్రభావవంతమైన గౌండర్ సామాజిక వర్గానికి చెందిన ఈ ఓబీసీ నేతకు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో సుమారు 40 ఏండ్ల అనుభవం ఉంది. తమిళనాడు మోదీగా ఆయనను పిలుస్తారు. 2003 నుంచి 2006 వరకు ఆయన తమిళనాడు బీజేపీ అధ్యక్షునిగా పనిచేశారు. విశేష రాజకీయ అనుభవం ఉన్న ఆయన తమిళనాడులో రెండు సార్లు ఎంపీగా చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌గా 2024, జూలై 31న బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు 2023 ఫిబ్రవరి 18 నుంచి 2024 జూలై 30 వరకు జార?ండ్ గవర్నర్‌గా, 2024 మార్చి నుంచి జూలై వరకు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా 2024 మార్చి నుంచి ఆగస్టు వరకు పనిచేశారు.

## ఎస్ఐఆర్ అసలు రంగును బయటపెడతాం

ఢిల్లీ: బీహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని మరోసారి స్పష్టం చేశారు ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ద్వారా ఉన్న ఓటర్లను తొలగించి కొత్త వారిని చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, దేశం ఎక్కడ ఓట్ల



చోరీ జరిగినా అడ్డుకుంటామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదని, తాను ప్రెస్‌మీట్ పెడితే అఫిడవిట్ ఈసీ అడుగుతోందని విమర్శించారు. ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదని ధ్వజమెత్తారు రాహుల్. మీ ఓట్లను దొంగిలించి.. ఎన్నికల్లో గెలిచి దేశ సంపదను సంపన్నులకు అందిస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో చేస్తున్న ఎస్ఐఆర్ అసలు రంగు బయటపెడతామని రాహుల్ హెచ్చరించారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం( ఆగస్టు 15వ తేదీ) మరోసారి విచారించిన సుప్రీంకోర్టు.. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం. ఈ అంశానికి సంబంధించి గురువారం(ఆగస్టు 14వ తేదీ) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 22 లక్షల మందిని చనిపోయారన్న కారణంతో తొలగించడాన్ని సైతం? ప్రశ్నించింది. బూత్ లెవెల్ స్థాయిలో దీనిని ఎందుకు బహిర్గతం చేయలేదని నిలదీసింది. పౌరుల హక్కు రాజకీయ పార్టీలపై ఆధారపడటం మాకు ఇష్టం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'భారత ఎన్నికల కమిషన్ వాదనలను మేము పూర్తిగా విన్నాం. విచారణ సమయంలో, ఈ క్రింది దశలను అంగీకరించారు. 2025 జాబితాలో పేర్లు కనిపించినప్పటికీ, తాజాగా జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల జాబితాను జిల్లా స్థాయి వెబ్‌సైట్‌లలో ప్రదర్శించాలి' అని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది.

## కశ్మీరులో మరో మేఘ విస్ఫోటం..

శ్రీనగర్ : ఈ నెల 14న కురిసిన కుంభవృష్టి నుంచి జమ్ముకశ్మీరులోని కిష్టార్ తేరుకోకముందే, శని-ఆదివారాల మధ్య రాత్రి కథువా జిల్లాలో మేఘ విస్ఫోటం(క్లౌడ్ బరస్ట్) సంభవించింది. దీంతో ఏడుగురు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు. కథువా జిల్లా అభివృద్ధి కమిషనర్ రాజేశ్ శర్మ, ఇతర ఉన్నతాధికారులు,



పోలీసులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు. జోథ్ ఘాటీ గ్రామానికి ఇతర ప్రాంతాలతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఇళ్లు దెబ్బతిన్నాయి. జంగ్లోటే ప్రాంతంలో కొండచరియ విరిగిపడటంతో ఇద్దరు మరణించారు. జోథ్ ఘాటీలో గాయపడిన ఐదుగురిని దవాఖానకు తరలించినట్లు అధికారులు చెప్పారు. కొండచరియలు విరిగిపడటంతో బగర్డ్, చాంగ్డా, దిల్వాన్-హుట్లి గ్రామాలు కూడా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలు కురియడంతో చెరువులు, కుంటలు నిండిపోయాయి, ఉఝ్ నది ప్రమాద స్థాయికి సమీపంలో ప్రవహిస్తున్నది. చెరువులు, కుంటలు, కాలువలకు దూరంగా ఉండాలని ప్రజలను అధికారులు కోరారు. కుంభవృష్టి వల్ల ప్రాణ నష్టం సంభవించడంపై జమ్ముకశ్మీరు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు తెలియజేశానని చెప్పారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు ఆర్థిక సాయాన్ని సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.1 లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. కిష్టార్‌లో ఈ నెల 14న కురిసిన కుంభవృష్టి వల్ల దాదాపు 60 మంది మరణించారు, అనేక మంది గల్లంతయ్యారు.